9

# గలతీయులకు: క్రీస్తునందు స్వాతంత్ర్యం

## శీర్షిక

గలతీయులకు వ్రాసిన పత్రిక దాని పొందినవారి పేరుతో, ప్రత్యేకించి, "గలతీయలోనున్న సంఘములకు" (1:2) అన్నట్టు పిలువబడింది. నేడు టర్కి అనే దేశము మధ్య భాగంలో ఉన్నా, ఆనాడు గలతీయ పెద్ద రోమా రాష్ట్రం. పశ్చిమ భాగంలో ఆసియా, తూర్పున కప్పదొకియ, దక్షిణమున పంఫులియ, సిసిలియ, ఉత్తరమున బితూనియ, పొంతు అనే రాష్ట్రాలచే చుట్టబడియుండేది.

## పూర్వ చరిత్ర

తన తొలి సువార్త ప్రయాణంలో, గలతీయ యొక్క దక్షిణ భాగంలో ఈకొనియ, లుస్త్ర, దెర్బే అనే పట్టణాలలో, పౌలు పలు స్థానిక సంఘాలను స్థాపించాడు (అపొస్తలుల కార్యములు 13:51–14:23). రెండవ ప్రయాణంలో, పౌలు తిరిగి ఈ స్థానిక సంఘాలను సందర్శించాడు (అపొస్తలుల కార్యములు 16:1–3). లుస్త్రలో తిమోతి, పౌలు బృందంతో చేరతాడు. మూవడ సువార్త ప్రయాణంలో కూడ పౌలు గలతీయను సందర్శించాడు (అపొస్తలుల కార్యములు 18:23; 1 కొరింథీయులకు 16:1, 2 చూడు).

సాధారణంగా పౌలు గలతీయులకు వ్రాసిన ఈ రచన పౌలు యొక్క తొలి పత్రికలలో ఒకటిగా భావింపబడుతుంది, ఒకవేళ యిదే మొదటిదేమో. తన తొలి సువార్త ప్రయాణంలో స్థాపింపబడిన స్థానిక సంఘాలకు పౌలు వ్రాస్తూ ఉండినట్టయితే, ముందటి (డేట్) కాలం సాధ్యమౌతుంది. ఆ ప్రాంతంలో యితర స్థానిక సంఘాలు పౌలు తన రెండవ, మూడవ సువార్త ప్రయాణాలలో కూడ స్థాపించాడనే ఊహతో, ఆ ప్రయాణాలు ముగించిన తరువాత వ్రాశాడంటూ దీనికి తరువాత కాలాన్ని సూచించారు. ఈ పత్రికను క్రీ.శ. 48–55 మధ్యలో పెడితే క్షేమంగా ఉంటుంది.

ఆది సంఘం ఎదుర్కొన్న ప్రధానమైన సమస్యలను ఎదుర్కొనడానికి గలతీ పత్రిక వ్రాయబడింది. యూదా మతం యొక్క పూర్వ చరిత్ర ఉండిన కొందరు క్రైస్తవులు, పాత నిబంధనను అనుసరించాలని క్రైస్తవులకు ఉపదేశిస్తున్నారు (అపొస్తలుల కార్యములు 15:1, 24). వీరిని "యూదా మతానికి మళ్లించే ఉపదేశకులని" తరచుగా పిలిచేవారు ధర్మశాస్త్రంలోని కొన్ని సిద్ధాంతాలతోపాటు క్రైస్తవులలో ఉన్న పురుషులు మత సంబంధమైన కర్మగా సున్నతి పొందాలని వారు పట్టుపట్టారు (6:12, 13). పౌలు వారిని వ్యతిరేకించినందున (2:3; 5:2, 3, 6, 11; 6:15), వారు అతని అధికారాన్ని

ధిక్కరించారు, పైగా, పేతురును తక్కిన అపొస్తలులవలె అతడు అపొస్తలుడనే వాస్తవాన్ని వారు కాదన్నారు. అందును బట్టి పౌలు తన అపొస్తలత్వాన్ని డిఫెన్స్ చేసికొంటు ఆరంభించాడు (1:1).

ఈ పత్రికలోని చర్చనీయాంశం "క్రీస్తునందలి స్వాతంత్ర్యం" (5:1). ఏదియెలాగున్నా, స్వాతంత్ర్యమంటే అమిత స్వేచ్ఛ కాదు, (లేక దుర్వినియోగం చేయబడు స్వాతంత్ర్యం కాదు) అని పౌలు నొక్కి చెప్పాడు (5:13, 19-21). మనం బాప్తిస్మం పొందినప్పుడు క్రీస్తును ధరించుకుంటాం (3:27); ఇప్పుడు క్రీస్తు మనయందు నివసిస్తుంటాడు. మన జీవితాలు ఎల్లప్పుడు మన ప్రభువు యొక్క జీవాన్ని ప్రతిబింబింప చేస్తుండాలి (5:22-24; 6:2)!

పౌలు కలంనుండి వెలువడిన బహు బలీయమైన భాషను ఉత్తరం కలిగియుంది (4:16ను గమనించు). తన అలవాటు చొప్పున సంఘాలకు "వందన వచనంతో" ఆరంభించని పౌలు పత్రిక అనే వాస్తవం, పౌలు ఎంతగా కలతచెందాడో సూచిస్తుంది. ఈ రచన యొక్క మరొక వింతైన సంగతి ఏమంటే, పౌలు చేతితో స్వయంగా వ్రాసిన అనుబంధం (6:11నుండి.; పౌలు తన ఉత్తరాన్ని మరియొకనికి డిక్టేట్ చేయడం అలవాటు). పౌలు ఈ విషయాన్ని ఎంత తీవ్రంగా పరిగణించాడో దాన్ని యింప్రెస్ చేయడానికి అతడు ఇలా చేసియుండవచ్చు.

**అవుట్‌లైన్**

I. పౌలు తన అపొస్తలత్వాన్ని డిఫెండ్ చేసికొంటున్నాడు (1; 2).

II. పౌలు సువార్తకును, ధర్మశాస్త్రానికిని తారతమ్యం చూపుతున్నాడు (3; 4).
   A. మోషే ధర్మశాస్త్రము తాత్కాలికమయ్యింది, అబ్రాహాముకు యివ్వబడిన వాగ్దానానికి (ఆదికాండము 22:18), తమ పాప స్థితిని, రక్షణ యొక్క ఆవశ్యకతను జనులు గుర్తించడానికి గాను, ప్రభువైన యేసు అవతరించేవరకు అది చేర్చబడింది (3:16, 19). మనము యికను ఏ మాత్రము పాత నిబంధన క్రింద లేము (3:24, 25; 4:31; 5:3, 4లను చూడు).
   B. ఇప్పుడు ప్రభువైన యేసునందలి విశ్వాసమువలన నీతిమంతులముగా తీర్చబడితిమి (3:7, 11, 22: 2:16 చూడు), విధేయతయందు వ్యక్తపరచబడిన విశ్వాసము (3:26, 27).

III. ఈ సత్యాలను పౌలు అభ్యాస సంబంధమైన వర్తింపును చేస్తున్నాడు (5; 6).

**గలతీయులకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

నేడు కూడ మనతో యూదా మతానికిలాగే ఉపదేశకులున్నారు. సబ్బాతు దినాన్ని

ఆచరించుదని చెప్పేవారు, ప్రత్యేకమైన యాజకత్వము, ధూపం వేయడం, ఆరాధనలో వాయిద్య సంగీతాన్ని వాడడం, యింకా అనేక విధములైన ఆచారాలను జరిగిస్తూ మనలను పాత నిబంధన క్రిందికి తీసికొనిపోగోరువారు అనేకులున్నారు. వారు పౌలు యొక్క తీర్మానాలకు చెవియొగ్గవలసియుంది. మొదట, పాత నిబంధననుండి తనకు యిష్టమైనదాన్ని ఒకడు ఎత్తుకునే వీలులేదు. మత సంబంధమైన ఒక్క పాత నిబంధన ఆచారాన్ని న్యాయమని చెప్పేవారు దానినంతటిని అనుసరించవలసినదిగా పూటపడి ఉంటారు (5:3). రెండవది, ఒకేసారి అతడు పాత, క్రొత్త నిబంధనల క్రింద ఉండడానికి వీలుండదు. పాత నిబంధన మతాచారులచే ఎవడైనను నీతిమంతుడుగా తీర్చబడగోరితే, అతడు క్రొత్త నిబంధన యొక్క కృపా నియమమునుండి తన్ను తానే తొలగించుకొనువాడై ఉంటాడు (5:4); కృపయే లేకుంటే ఒకడు రక్షింపబడనేరడు!

రక్షణ మోషే ధర్మశాస్త్రము ద్వారా కాదు, అని పౌలు ఈ పత్రికలో ప్రత్యేకించి చెప్పాడు. ఏ చట్టాన్ని అనుసరిస్తావని కాదు. చట్టాన్ని అనుసరించినంత మాత్రానే రక్షణ రాదు. అంటే, క్రైస్తవ్యంలో "చట్టాలు" లేవని దాని అర్థం కాదు. చట్టమే (ధర్మశాస్త్రమే) ఉండకుంటే, పాపమే ఉండదు (రోమా 5:13). నరులు పాపం చేస్తునే ఉన్నందున (రోమా 3:23), మనుష్యులు ఉత్తరవాదులైయున్న చట్టాలు దేవునికి ఉన్నాయి. తన సూత్రాలను సూచిస్తూ క్రొత్త నిబంధన "చట్టము" లేక నియమము (6:2 చూడు). ఎవడూ పరిపూర్ణంగా చట్టాన్ని అనుసరించలేడు (పరిపూర్ణ చట్టాన్ని కూడ; యాకోబు 1:25 చూడు), గనుక ధర్మశాస్త్రం అనుసరించుటచేత ఎవడును రక్షింపబడడు. "ప్రేమవలన కార్య సాధకమగు విశ్వాసాన్ని" యిది మినహాయించదు (5:6), అంటే, ఒకడు క్రైస్తవుడు కావాలంటే, నమ్మి బాప్తిస్మం పొందవలసియుంటుంది (3:26, 27; మార్కు 16:16 చూడు), మరియు ప్రేమతోను, సేవతోను కూడిన జీవితం అవసరమై ఉంటుంది (5:14; 6:2). మన జీవితంలో శ్రేష్ఠమైన యావత్తు జరిగించినా సరే, మనం మన రక్షణను సంపాదించుకొనలేము; మనమింకను దేవుని కృపవలననే రక్షింపబడవలసియుంటాం. గనుక మన అతిశయము మనం ఏమి చేశాము అనేదానిమీద కాదు, క్రీస్తు యొక్క సిలువయందే (6:14; రోమీయులకు: "విశ్వాసమువలన నీతిమంతులముగా తీర్చబడుట" నోట్సును చూడు).

దైవతత్వ శాస్త్రం యొక్క అర్థ ధ్వనిచే రచన బహుగా నింపబడియున్నా, అభ్యాస సంబంధమైన ఉపదేశముచేత నింపబడియుంది. క్రైస్తవులు యితరులతో ఎలాటి సంబంధం కలిగియుండాలో బహుగా ఉపదేశిస్తుంది (5:13–15; 6:1, 2, 10). దేవునిని దేవుని కార్యాలను గౌరవించమంటుంది (1:6–9; 6:6, 7), వగైరాలు. మనం ప్రసంగించి, లేక ఉపదేశించినప్పుడు, మన ఉపదేశం మన శ్రోతలకు ఎలా వర్తిస్తుందనే "అడుగు భాగం" ఎల్లవేళలా ఉండాలి.

## దేవుడు తన వాగ్దానాలను నిలబెట్టుకుంటాడు!
## (గలతీయులకు 3:6-29)

అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారు సున్నతి చేయించుకొని మోషే ధర్మశాస్త్రం యొక్క నియమ నిబంధనలను పాటించాలని గలిలయ ప్రాంతానికి వచ్చి యూదా మతాభిమానులు ఉపదేశిస్తున్నారు. ఆ ప్రాంతంలో పని చేసిన పౌలు దానితో కలతచెందాడు (అపొస్తలుల కార్యములు 16:6; 18:23; 1 కొరింథీయులకు 16:1), గలతీయులు వివేకముగలవారైయుండాలని అతడు భావించి యిలా అన్నాడు, "సువార్తనుండి మిమ్మును ధర్మశాస్త్రానికి మళ్లించడానికి ఎవడో మీకు భ్రమ కలిగించియుంటాడు" (3:1). ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని మనము పాత నిబంధన క్రింద లేము అని ఈ రచనలో ఎక్కువ భాగం తేటపరచుతోంది. 3వ అధ్యాయాన్ని చూద్దాం. అక్కడ పౌలు అబ్రాహాముకు యివ్వబడిన వాగ్దానాన్ని గుర్తు చేస్తున్నాడు.

I. మహా గొప్ప వాగ్దానము: సంతానము (3:6–18).
   A. నరుడు పాపం చేసి దేవుని సన్నిధినుండి పడిపోయిన పిమ్మట, మానవ విమోచన కొరకైన తన సంకల్పాన్ని దేవుడు ప్రకటించాడు: స్త్రీ సంతానం (ఆదికాండము 3:15). అదే రకమైన "సంతాన" వాగ్దానాన్ని దేవుడు అబ్రాహాముతో చేశాడు (ఆదికాండము 12:1–3; 22:18). ఈ వాగ్దానము ఇస్సాకుకును (ఆదికాండము 26:4), యాకోబుకును కూడా చేయబడింది (ఆదికాండము 28:14).
   B. ఈ మహా గొప్ప వాగ్దానపు పలు లక్షణాలను పౌలు నొక్కి చెప్పాడు.
      1. ఈ సంతానము ("సిలువపై వ్రేలాడదీయబడిన" యేసు క్రీస్తేనని పౌలు గుర్తించాడు) వస్తాడు (13, 14, 16 వచనాలు చూడు).
      2. ఈ వాగ్దానం అబ్రాహాము విశ్వాసం మీద ఆధారపడియుంది (6 వ.), ధర్మశాస్త్రాన్ని తూచా తప్పకుండ ఆచరించిన దానిమీద కాదు (10–13 వచనాలు).
      3. ఈ వాగ్దానం సమస్త జనులకు, అంటే అన్యజనులకు సహా లభ్యమౌతుంది (8, 14 వచనాలు).
      4. విశ్వాసం యొక్క ఆధారం మీద – సమస్త జనులు ఈ వాగ్దానమునకు వారసులు కాగలరు (7–9, 14 వచనాలు).

II. తాత్కాలికపు ఏర్పాటు: ధర్మశాస్త్రం (3:15–22).
   A. అబ్రాహామునకు యివ్వబడిన వాగ్దానమునకు తాత్కాలికంగా మోషే ధర్మశాస్త్రము చేర్చబడింది.
      1. వాగ్దానం చేయబడిన 430 సంవత్సరాల తరువాత ధర్మశాస్త్రము వచ్చి నిబంధనను యూదాకు స్థిరపరచింది (ఆదికాండము

46:1–4).

2. ధర్మశాస్త్రము వాగ్దానమునకు తక్కువైనది.
   - ఎ. ధర్మశాస్త్రము మధ్యవర్తి ద్వారా వచ్చింది (19, 20 వచనాలు); వాగ్దానము దేవునితో "ముఖా ముఖిగా" వచ్చింది.
   - బి. వాగ్దానం జీవాన్ని తెచ్చింది; ధర్మశాస్త్రం తేలేదు (21 వ.).
3. అప్పుడు ధర్మశాస్త్రం ఎందుకు యివ్వబడింది?
   - ఎ. మనుష్యుల పాపములను ఒప్పించుటకు (19–22 వచనాలు).
   - బి. మనుష్యులను, (ప్రత్యేకించి యూదా జనాంగాన్ని) క్రీస్తునొద్దకు "నడిపించడానికి" (24 వ.).

B. ధర్మశాస్త్రము దాని పనిని నెరవేర్చిన తరువాత, అది తీసివేయబడింది.
1. "సంతానము [అంటే, క్రీస్తు] వచ్చువరకు" అది చెలామణిలో ఉంది (16, 19 వచనాలు).
2. అది సంభవించినప్పుడు, మనుష్యులు యికను ధర్మశాస్త్రం క్రింద లేరు (24, 25 వచనాలు).

III. పులకరించు సాధ్యత: వారసుడు (3:22–29).

A. సంతానం అవతరించాడు, ఆయన మనకొరకు మృతిబొందాడు (13, 14, 16, 22, 24 వచనాలు)!
1. ఆయన మరణించగా పాత నిబంధన యేర్పాటు అంతరించింది (13 వ.; కొలొస్సయులకు 2:14నుండి చూడు).
2. ఆయన మృతినొందినప్పుడు, మానవాళితో నిబంధన ఆరంభమౌతుంది (24, 25 వచనాలు; హెబ్రీయులకు 9:16, 17 చూడు).

B. యేసునందలి నూతన నిబంధన విశ్వాసం మీద ఆధారపడియుంది (22–26 వచనాలు) – ఆ విశ్వాసము బాప్తిస్మమునందు వ్యక్తపరచబడుతుంది (27 వ.), రమ్యమైన ప్రతిఫలము.
1. మనం క్రీస్తులోనికి బాప్తిస్మం పొందాం (27 వ.).
2. క్రీస్తును ధరించుకున్నాం (27 వ.).
3. క్రీస్తునందు ఐక్యపరచబడ్డాం (28 వ.).
4. మనం క్రీస్తుకు చెందినవారం (29 వ.).

C. సమస్త మనుష్యులు వాగ్దానంలో చేర్చబడ్డారు (28 వ.). సిలువచెంత భూమియంత చదునుచేయబడింది.

D. మనం నమ్మి బాప్తిస్మం పొందినప్పుడు, "వాగ్దానం ప్రకారం వారసులమయ్యాం" (29 వ.)!

ముగింపు

దేవుడు గతంలో తన మాట నిలుపుకున్నాడు; ఆయన నేడును తన మాట నిలుపుకుంటాడు. నీవు ఆయనను ఎల్లప్పుడు నమ్ముకోవచ్చు! ఆయన నీ మీద నమ్మిక ఉంచుతున్నాడా?